క్లుప్తంగా

మూడు గ్రామాల్లో ఘనంగా పరదేశమ్మ పండగ


చామంతిపురంలో గరగలతో ఆలయానికి వెళుతున్న స్థానికులు

మాకవరపాలెం : మండలంలోని పెద్దిపాలెం, చామంతిపురం, పాపయ్యపాలెం గ్రామాల్లో పరదేశమ్మ పండగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారి గరగలను గ్రామంలో ఊరేగించి, అనంతరం ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. భక్తులంతా మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

రాయితీపై గడ్డి విత్తనాలు


రైతులకు గడ్డి విత్తనాలను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి నాయుడు

కె.కోటపాడు : గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా పాడి రైతులకు రాయితీపై కాకిజొన్న రకం గడ్డి విత్తనాలను అందించనున్నట్లు కొరువాడ పశువైద్యాధికారి సీహెచ్‌వై నాయుడు తెలిపారు. స్థానిక పశువైద్య కేంద్రం వద్ద బుధవారం నగదు చెల్లించిన రైతులకు గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకిజొన్న రకం గడ్డి విత్తనాలను 75 శాతం రాయితీపై రైతులకు అందిస్తున్నామన్నారు. పశుగ్రాస కొరత రాకుండా రైతులు గడ్డి విత్తనాలను నాటితే 45 రోజులకే కోతదశకు చేరుకుంటుందన్నారు. ఈ గడ్డిని పశువులు ఇష్టంగా తినడంతోపాటు, ఆరోగ్యంగా ఉండి, పాల దిగుబడి పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత


మల్లునాయుడుకు ఆస్పత్రిలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ శ్రీదేవి

కె.కోటపాడు : పాచిలవానిపాలెం గ్రామానికి చెందిన రొంగలి మల్లునాయుడు అనారోగ్యంతో గత వారం రోజులుగా గాజువాకలోని కృషి ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ప్రభుత్వం అందించిన వృద్ధాప్య పింఛన్ నగదును బుధవారం వలంటీర్ ఆర్.శ్రీదేవి తన సొంత ఖర్చులతో ఆస్పత్రికి వెళ్లి ఆయనకు అందించింది. వలంటీర్ శ్రీదేవి చొరవను వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ అభినందించారు.

కొమరవోలులో భారీ అన్నసమారాధన

రోలుగుంట : మండలంలోని కొమరవోలు గ్రామంలో బుధవారం భారీ అన్నసమారాధన చేశారు. గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణం సందర్భంగా నిర్వహించాల్సిన అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానికులతో పాటు పడాలపాలెం, కొండపాలెం, రోలుగుంట తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు,

చురుగ్గా సీసీ రోడ్డు పనులు


మాడుగుల హైస్కూల్ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనులు

మాడుగుల : స్థానిక హైస్కూల్ కాలనీలో సీసీ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇక్కడి సీసీ రోడ్లకు, డ్రేనేజీలకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు రూ.కోటి 3 లక్షలు మంజూరు చేశారు. దీంతో రోడ్డు పనులు ప్రారంభించారు. గతంలో వర్షం కురిస్తే నరకయాతన పడేవారమని, రోడ్డు పనులు జరుగుతుండడంతో తమ కష్టాలకు ముగింపు పలికినట్టయిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిరస్మరణీయుడు జగ్జీవన్‌రామ్


జగ్జీవన్‌రామ్ ఆశయాలను వివరిస్తున్న ఎస్ఐ విభీషణరావు


బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గణేష్


వడ్డాదిలో నివాళులర్పిస్తున్న స్థానిక నాయకులు


నాతవరంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

నర్సీపట్నం : సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపేందుకు బాబూ జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కొనియాడారు. క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఉపప్రధానిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, నర్సీపట్నం, మాకవరపాలెం ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, రుత్తల సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, కౌన్సిలర్ బోడపాటి సుబ్బలక్ష్మి, నర్సీపట్నం, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, పైల పోతురాజు, జెడ్పీటీసీలు సుర్ల గిరిబాబు, ఆరుగుల్ల రాజుబాబు, అప్పలనర్స, మండల సచివాలయ కన్వీనర్ సేనాపతి వెంకటరత్నం పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : పేదల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మేజర్ పంచాయతీ వడ్డాది, మండల కేంద్రం బుచ్చెయ్యపేట, విజయరామరాజుపేట, సీతయ్యపేట, రాజాం తదితర గ్రామాల్లో దళిత సంఘ నాయకులు, కార్మిక సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘ నాయకులు వరహాలు, కొండబాబు, అప్పారావు, చిన్ని, ఘాటీలు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రావికమతం : ప్రజా సేవకు అంకితమైన బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయుడని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేయాలని పలువురు వక్తలు అన్నారు. ఆ మహనీయుని 116వ జయంతి సందర్భంగా కొత్తకోట, జెడ్.కొత్తపట్నం గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, కొత్తకోట ఎస్ఐ విభీషణరావు, స్థానిక నాయకులు వితంశెట్టి సురేష్, రాజిబాబు జగ్జీవన్‌రాం సేవలను వివరించారు. కార్యక్రమంలో చెవ్వేటి రమేష్, మంజేటి రాజు మాదిగ, రాము మాదిగ, ఎం.పరశురామ్, అప్పారావు, ఎత్తుల రాజిబాబు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు యువత నడుం కట్టాలని, కె.జె.పురం పీఏసీఎస్ అధ్యక్షులు కాళ్ల రాము తెలిపారు. జగ్జీవన్‌రాం యూత్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కాలనీలో జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జామి రమణబాబు, నాయకులు కాళ్ల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు, ఎం.వి.సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు లోవతల్లి, మాజీ సర్పంచ్ కాళ్ల సూర్యనారాయణ, దళిత నేత ఎం.ఎం.దాసు, పెద్దాడ లక్ష్మణరావు, బెన్నవోలు పెంటయ్య పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని కొంకసింగి, ఏఎల్ పురం, చీడిగుమ్మల తదితర గ్రామాల్లో కేంద్ర మాజీ మంత్రి, అడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గజ్జలపు మణికుమారి ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు.

నాతవరం: మండలంలో వాడ వాడలా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. నాతవరం ఎస్సీ కాలనీలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎం.బి.పట్నం శివారు ఎ.శరభవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రాం విగ్రహాన్ని అవిష్కరించి తహసీల్దార్ పి.కనకారావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల పోతురాజు, మాజీ ఎంపీపీ నేతల విజయకుమార్, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, వీఆర్వో బాబు, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు చెక్కా ప్రభావతి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు చెక్కా జోగిరాజు, అంబేడ్కర్ యువజన సేవా సంఘం సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు,

మాడుగుల : బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఎంపీటీసీ సభ్యుడు గూడెపు హరికృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ఒమ్మలి గ్రామంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. అతి చిన్న వయసులోనే పార్లమెంటులో అడుగు పెట్టి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుసూరి ఘాటీలు మాట్లాడుతూ 1971లో ఇండియా పాకిస్తాన్‌కు జరిగిన యుద్ధంలో రక్షణ శాఖ మంత్రిగా భారత విజయానికి కృషి చేశారని వివరించారు. అంతకు ముందు బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ ప్రెసిడెంట్ బి.కొండలరావు, సెక్రటరీ జి.అప్పారావు, పాఠశాల కమిటీ చైర్మన్ అప్పల నాయుడు, సభ్యులు రాజేష్, సీహెచ్ ఆనందరావు, వై.శ్రీను, ఆర్.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట : మండల కేంద్రం రోలుగుంటలో బుధవారం దివంగత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకను దళిత సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. సంఘం మండలశాఖ అధ్యక్షుడు చెవ్వేటి కొండబాబు దంపతులు, ఎమ్మార్పీస్ నాయకులు పలగుజ్జుల వెంకటలక్ష్మీ రమణ, దేవుడు, శివ జగ్జీవన్‌రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మాకవరపాలెం: మండలంలోని కొండల అగ్రహారం,గిడుతూరు, జి.కోడూరు, మాకవరపాలెంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జి.కోడూరులో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ చిటికెల రమణ, యూత్ అధ్యక్షుడు పిళ్లా శ్రీను, నాయకులు భద్రాచలం, పోలిరెడ్డి రమణ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బిక్కవోలు ప్రసాద్, మండల సభ్యులు కె.రమేష్, సాంబ, ఎస్‌జీకే స్కూల్ కరస్పాండెంట్ వీరప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక అంబేడ్కర్ భవనంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా జడ్జి నడుపూరి సన్యాశిరావు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు చందోలు వెంకటేశ్వరరావు, అంబేడ్కర్ ట్రస్ట్ బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు నడుపూరి దేముడు మాస్టారు, యర్రంశెట్టి వరప్రసాద్, ఎంపీపీ గాడి కాసు అప్పారావు, టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు వేచలపు ప్రకాష్ పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చోడవరం ఇందిరాకాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు మూర్తా శ్రీనివాసరావు, ఎలకా మల్లిబాబు, మాలేటి రాజబాబు, చెవ్వేటి రమేష్ పాల్గొన్నారు.

చీడికాడ : మండల కేంద్రం చీడికాడలో స్థానిక అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు మూర్తా శ్రీనివాసరావు, స్థానిక యూత్ సభ్యులు రావాడ రాజు, పార్వతి పాల్గొన్నారు.


మాకవరపాలెంలో నివాళులర్పిస్తున్న శ్రీనివాస్, ఎస్ఐ, తదితరులు


కొంకసింగిలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం


కె.జె.పురం కాలనీలో జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న స్థానికులు


మాడుగుల మండలం ఒమ్మలిలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


రోలుగుంటలో నివాళులర్పిస్తున్న దళిత నాయకుడు కొండబాబు, సంఘ ప్రతినిధులు


చోడవరం అంబేడ్కర్ భవనంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద అంబేడ్కర్ ట్రస్ట్ ప్రతినిధుల నివాళి

ప్రభుత్వ మంచిని ప్రజలకు వివరించండి

- గృహసారథులు, కన్వీనర్లతో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్


మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గణేష్


ఎం.అలమండలో పోస్టర్, స్టిక్కర్‌ను ఆవిష్కరిస్తున్న కర్రి సత్యం, బూరె బాబూరావు, కేవీ రమణ

నర్సీపట్నం : ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి కుటుంబానికి వివరించి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. పార్టీ నాయకులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 7 నుంచి నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వలంటీర్లను సమన్వయం చేసుకుని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అర్హులు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలిపి, సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్‌చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, కౌన్సిలర్ బోడపాటి సుబ్బలక్ష్మి, నర్సీపట్నం, మాకవరపాలెం ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, పైల పోతురాజు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, నర్సీపట్నం మండల సచివాలయ కన్వీనర్ శానాపతి వెంకటరత్నం పాల్గొన్నారు.

గొలుగొండ : గృహసారథులు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, వారి అభిప్రాయం తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి తెలిపారు. పాతమల్లంపేట, పుత్తడిగైరంపేట సచివాలయాల్లో బుధవారం గృహసారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. మండల సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు కొరుప్రోలు పాణీశాంతారామ్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : ప్రజలతో మరింత మమేకం అయ్యేందుకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పార్టీ రూపకల్పన చేసిందని జెడ్పీటీసీ కర్రి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావులు అన్నారు. కాశీపురం, పెదనందిపల్లి, ఎం.అలమండ, ఎ.కొత్తపల్లి, ముషిడిపల్లి, నాగయ్యపేట, రైవాడ గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో బుధవారం సమావేశమయ్యారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, మండల యువజన అధ్యక్షుడు సూరినాయుడు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి మరింత కృషి

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


చోడవరం ద్వారకానగర్‌లో స్థానికులతో సమావేశమైన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం : పట్టణంలోని అన్ని వార్డుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కోరారు. చోడవరం పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంఘం, అన్నవరం యూత్ సభ్యులతో బుధవారం ఆయన వేర్వేరుగా సమావేశమయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజల్లో మరింత ప్రచారం చేయాలన్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు కృషిచేస్తానన్నారు. అనంతరం ద్వారకానగర్‌లో పర్యటించి అక్కడి ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే కాలనీలో మెయిన్‌రోడ్డు సీసీ డ్రైన్, విద్యుత్ దీపాలు, మంచినీటి సౌకర్యం కల్పించామని, మిగతా సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, పట్టణ యూత్ అధ్యక్షుడు గూనూరు రాజు, మండల యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, పట్టణ కార్యదర్శి పంది శ్రీనువాసరావు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' కిట్లు పంపిణీ

రాంబిల్లి: మండలంలో పలు గ్రామాల్లో బుధవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కిట్లను గృహసారథులకు అందజేశారు. ఈ నెల 7 నుంచి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును మరింతగా ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నెట్టెం సత్యనారాయణ, సర్పంచ్ ఎం.అప్పలనర్స, మండల సోషల్‌మీడియా కన్వీనర్ రేబాక రాము తదితరులు మామిడివాడలో గృహసారథులకు ఈ కిట్లు అందించారు.

సంక్షేమ లబ్ధి ప్రతి ఇంటికీ వివరించాలి

- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుఅనురాధ


సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

కె.కోటపాడు : గత నాలుగేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలకు సంక్షేమ లబ్ధిని అందించారని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అన్నారు. మండలంలోని చౌడువాడ-2, దాలివలస, మర్రివలస, సూదివలస సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్‌లతో బుధవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ నెల 7 నుంచి 14 వరకు గ్రామాల్లో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లిన సమయంలో ఆయా ఇళ్లల్లో ఉన్నవారికి చంద్రబాబు పాలనలో ప్రజలు మోసపోయిన విధానాన్ని, జగన్ పాలనలో ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చిన తీరును వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఇచ్చిన ప్రజా మద్దతు పుస్తకంలోని అంశాలను వారికి చదివి వినిపించి, స్లిప్‌పై టిక్ చేయాలని పేర్కొన్నారు. ఇంటి యజమానుల అనుమతితో మిస్డ్‌కాల్, ఫోన్ వెనుక, ఇంటి డోర్‌కు స్టిక్కర్‌ను అంటించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, పార్టీ నాయకులు భూమిరెడ్డి దేముళ్లు, ఆదిరెడ్డి సన్యాసినాయుడు, వర్రి రామునాయుడు, ద్వారపూడి శ్రీను, ఆదిరెడ్డి రామునాయుడు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తుపై అవగాహన

మాడుగుల : మండలంలోని వీరవిల్లి, పోతనపూడి గ్రామంలో బుధవారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సచివాలయాల మండల కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు కోరుకొండ చెల్లం నాయుడు, సర్పంచ్ ఎలగాడ కామలక్ష్మి, పార్టీ నాయకులు ఎలగాడ ఈశ్వరరావు, సయ్యపురెడ్డి నారాయణరావు, రాజుతాత పాల్గొన్నారు.

పల్లెల్లో ఆధ్యాత్మికతకు కృషి


బుచ్చెయ్యపేటలో సమావేశమైన సమరసత ఫౌండేషన్ సభ్యులు

బుచ్చెయ్యపేట : పల్లెల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమరసతా సేవా ఫౌండేషన్ కమిటీ సభ్యులు పూడి రామారావు, ముచ్చకర్ల నాగేశ్వరరావులు సూచించారు. బుధవారం బుచ్చెయ్యపేట రామాలయంలో అన్ని గ్రామాల సమరసతా సభ్యుల సమావేశం జరిగింది. ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలు విచ్ఛిన్నమై, భక్తిభావం తగ్గుతోందన్నారు. అన్ని గ్రామాల దేవాలయాల్లో ఉదయం, సాయంత్రం భజనలు, ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భక్తిభావం పెంపొందించవచ్చన్నారు. ప్రతి పౌర్ణమినాడు దేవాలయాల్లో హారతులు పట్టినట్టే గురువారం పౌర్ణమి రోజున అన్ని ఆలయాల్లో హారతులివ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ముసలినాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేవుపోలవరంలో 'ఫ్యామిలీ ఫిజీషియన్' నేడు

ఎస్.రాయవరం : కొత్తరేవుపోలవరం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం గురువారం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్టు పెనుగొల్లు వైద్యాధికారిణి రాజేశ్వరి తెలిపారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన


చింతలూరులో ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

మాడుగుల రూరల్ : ఇంటింటా పెరటి తోటల పెంపకంపై ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ సొసైటీ ఆధ్వర్యంలో చింతలూరులో బుధవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న జిల్లా ఆదనపు డీపీఎం ఆర్.వి.స్వామినాయుడు మాట్లాడుతూ ప్రతి ఇంటి దగ్గర ఏడాదంతా కిచెన్ గార్డెన్లు సాగు చేసుకోవచ్చన్నారు. ప్రకృతి వనరులతో తయారు చేసిన కషాయాలు, ద్రావణాలు ఉపయోగించి, కూరగాయలు, ఇతర పంటల్ని పండించుకుని, తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాళింగ శకుంతల, మాజీ సర్పంచ్ కాళింగ కళ్యాణరాజు, మండల ట్రైనర్ రాము, సిబ్బంది శ్రీనివాసరావు, వీవోఏ లక్ష్మి, ఐసీఆర్‌పీలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పశువుల పాక, గడ్డివాము దగ్ధం

కె.కోటపాడు : చౌడువాడ శివారు గరుగుబిల్లిలో బుధవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దుక్క మానీలకు చెందిన గడ్డివాము, పశువుల పాక కాలిపోయాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు అదుపుచేయలేకపోయారు. సమాచారం అందుకున్న చోడవరం అగ్నిమాపక దళం వచ్చి, మంటల్ని అదుపు చేశారు. ప్రమాద కారణాలు తెలియరాలేదు.